క్లుప్తంగా

మోత్కూరు వాసికి డాక్టరేట్


కల్వల మాధవి

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన వ్యవసాయశాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ కల్వల సుధాకర్‌రావు కుమార్తె కల్వల మాధవి రాజనీతి శాస్త్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం రిటైర్డ్ ప్రొఫెసర్ బి. సంజీవరెడ్డి పర్యవేక్షణలో 'స్టేట్ డెవలప్‌మెంట్ అండ్ డిస్ప్లేస్‌మెంట్ ఏ స్టడీ ఆఫ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ అందుకున్నారు. మాధవి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ పూర్తిచేశారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ లా(ఎల్ఎల్ఎం) పూర్తిచేసి మూడు బంగారు పతకాలు సాధించారు. ప్రస్తుతం మాధవి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా హన్మకొండలోని కాకతీయ కళాశాలలో పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన మాధవిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, అధ్యాపకులు అభినందించారు. ఆమె భర్త పవన్‌కుమార్ హోమియోపతి డాక్టర్‌గా పనిచేస్తున్నారు.

వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్కు సందర్శన

చౌటుప్పల్: జలసేకరణ వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్కును మంగళవారం పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా వర్షపు నీటి సేకరణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంకుడుగుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ, జలవనరుల మేనేజర్ ఎస్. హరిశంకర్ మాట్లాడుతూ.. వర్షపు నీరు వృథా అవ్వకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చే యాలన్నారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ రాష్ట్ర వైస్ చైర్మన్ యా నాల ప్రభాకర్‌రెడ్డి, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా భీమరి రాజు,పరిధ మహేష్, గాంధీ నాయక్, మండల ఉపాధ్యక్షులుగా ముద్దం శశిధర్ రెడ్డి, గులాని మధు, గంగాదేవి శ్రీశైలం, దీరావత్ దేవి సింగ్, ఎలబోయిన భాస్కర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా బొల్లంపల్లి నర్సింహా రెడ్డి,యువ మోర్చా అధ్యక్షుడిగా మలోవత్ వినోద్ కుమార్ జాదవ్, మహిళ మోర్చా అధ్యక్షురాలిగా ధనమ్మ, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా పరమేష్, కార్యదర్శిగా వట్టిపల్లి గోపాల్, కోశాధికారిగా మెగావత్ శ్రీకాంత్ నియమితులయ్యారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా రామచంద్రం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన గుజ్జ రామచంద్రంను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్, శేఖర్‌రెడ్డి, కటుకం నాగేష్, రమేష్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఉషారాణి

మోత్కూరు : తెలంగాణ పద్మశాలీ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మోత్కూరు పట్టణానికి చెందిన రేగోటి ఉషారాణిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కందగట్ల స్వామి మంగళవారం హైదరాబాద్‌లోని నారాయణగూడ పద్మశాలీ భవన్ రాజమహాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

స్థలం కేటాయించాలి

రామన్నపేట : వంశరాజ్ సంక్షేమసంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వంశరాజ్ సంక్షేమ సంఘం సభ్యులు కాంగ్రెస్ నాయకుడు పూస బాలకిషన్ ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల అధ్యక్షుడు శ్యామల సత్తయ్య, దుర్గయ్య, రమేష్, భిక్షం, శ్యామల గణేష్, యాదగిరి, మహేష్, బుచ్చయ్య, బక్కయ్య, మంగయ్య, నరసింహ, మారయ్య, బాలక్రిష్ణ, శ్రీకాంత్, సత్తయ్య, బాలమల్లేష్ పాల్గొన్నారు.

గన్నీ బ్యాగులు దగ్ధం

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని జూలూరు పీఏసీఎస్‌కు చెందిన గన్నీ బ్యాగులు మంగళవారం ప్రమాదవశాత్తు మంటలంటుకొని దగ్ధమయ్యాయి. జూలూరు గ్రామ శివారులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కాగా గత సంవత్సరం మిగిలిపోయిన గన్నీ బ్యాగులను మార్కెట్ యార్డులో ఉన్న షెడ్డులో భద్రపర్చగా.. మంటలంటుకొని గన్నీ బ్యాగులు కాలిపోయాయి. అటుగా వెళ్తున్నవారు దట్టమైన పొగలు, మంటలు రావడాన్ని గమనించి విషయాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. దీంతో వెంటనే గ్రామ పంచాయతీ ట్యాంకర్లలో నీళ్లు తీసుకొచ్చి మంటలు ఆర్పేందుకు యత్నించగా అప్పటికే గన్నీ కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.3లక్షల విలువైన గన్నీ బ్యాగులు కాలిపోయాయి.

శిథిలావస్థలో పశువైద్యశాల

- పెచ్చులూడుతున్న భవనం పైకప్పు
- విరిగిపోయిన తలుపులు, కిటికీలు
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది


శిథిలావస్థకు చేరుకున్న పశువైద్యశాల


విరిగిన కిటికీలు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. చిన్నపాటి వర్షం కురిసిన స్లాబ్ పైనుంచి వర్షపునీరు గదుల్లోకి చేరుతుంది. దీంతో పశువైద్యశాలలో ఉన్న విలువైన మందులతో పాటు రికార్డులు తడిసి ముద్దయిపోతున్నాయి. పశు వైద్యశాలకున్న కిటికీలు తలుపులు ఊడిపోయాయి. పైకప్పు పెచ్చులూడీ కూలిపోయే దశకు చేరింది. శిథిలావస్థకు చేరిన భవనం ఏ క్షణాన కూలిపోతుందో తెలియక వైద్యసిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు.

అరకొర గదులతో ఇబ్బందులు

పశు వైద్యశాలలో రెండు చిన్నగదులు మాత్రమే ఉన్నాయి. తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన రైతులు సైతం ఇరుకు గదుల్లో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. అరకొర గదులతో మందులను నిలువచేయాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భవనం పూర్తిగా శిథిల దశకు చేరడంతో స్లాబ్ పెచ్చులూడి పడుతుంది. గదులకు ఉన్న తలుపులు కిటికీలు పూర్తిగా ఇరిగిపోయాయి. వర్షకాలంలో భవనంలో నీరు చేరి మందులు, సబ్సిడీ విత్తనాలు పాడైపోతున్నాయి. పశువైద్యశాల భవనం నిర్మించిన నాటి నుంచి నేటి వరకు భవనం మరమ్మతులకు నోచుకోకపోవడంతో భవనం పూర్తిగా ధ్వంసమైందని పలువురు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పశువైద్యశాలకు కొత్త భవనాన్ని నిర్మించాలని రైతులు, మండల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. నిత్యం స్లాబ్ పెచ్చులూడుతుంది. నెర్రలు బారిన గోడలు ,ఇరిగిన కిటికీలు, తలుపులతో ఇబ్బందులు పడుతున్నాం. శిథిలావస్థకు చేరిన భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక బిక్కుబిక్కుమంటు విధులు నిర్వహిస్తున్నాం.

– సునీత, మండల పశు వైద్యాధికారిణి

నూతన భవనం నిర్మాంచాలి



శిథిలావస్థకు చేరుకున్న పశువైద్యశాల భవనం స్థానంలో అన్ని సౌకర్యాతో నూతన భవనం ఏర్పాటు చేయిస్తే పాడి రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. పశు వైద్యశాలకు నూతన భవనం నిర్మించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది.

– పక్కీరు రాజేందర్ రెడ్డి, నాగినేనిపల్లి ఎంపీటీసీ

వైభవంగా సుదర్శన హోమం


హోమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆరాధన, ప్రాభోదిక హోమం, బలిహరణం, నివేదిక, హారతి, తీర్థప్రసాద వినియోగం చేశారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలి మండలి అధ్యక్షుడు అంకం వినోద్, కౌన్సిలర్ మోటె రజిత రాజు, నేతాజీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు తడక గౌరీశంకర్, ధర్మకర్తలు మోటె మహేశ్, చేరాల సుధీర్, వేశాల మురళి, కూరపాటి బాబు, నాగయ్య, జి. సుభాష్, పెద్దల ముత్యాలు, రాములు, బాలాజీ, పానమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, వెంకటేశం, శివకుమార్, జినుకల కుమార్, మూశం శ్రీను, చెరుకు శ్రీకాంత్, జినుకల శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, గణేశ్, చేరాల శ్రీకాంత్, మహేందర్‌రెడ్డి, చేరాల మహేందర్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఆవిష్కర్త' సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సినీ దర్శకుడు శేఖర్ సూరి

భూదాన్‌పోచంపల్లి: అవని క్రియేషన్స్ బ్యానర్‌పై పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు ప్రవీణ్‌కుమార్ బోగ నిర్మించిన 'ఆవిష్కర్త' సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ సూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆవిష్కర్త సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొంది విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం దర్శకుడు ప్రవీణకుమార్ బోగ మాట్లాడుతూ.. త్వరలో చిత్రానికి సంబంధించిన మొదటి పాటను విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో నిర్మాత రుద్ర నవీన, సాత్విక ప్రవీణ్, కెమెరామెన్ ఉపేంద్ర సూరెపల్లి, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ కురాకుల, నటీనటులు రామ్ నూకల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనపూరి ఐలయ్యకు ఘన నివాళి


భువనగిరి : కొనపూరి ఐలయ్య చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న యాదవ సంఘం నాయకులు


వలిగొండ : సాంబశివుడి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ జిల్లా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కొనపూరి సాంబశివుడి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండబోయిన సురేష్ యాదవ్,కో ఆర్డినేటర్ అవుశెట్టి రమేష్, రేఖల రమేష్,పట్టణ అధ్యక్షుడు మర్రి పాండు, జిల్లా కుర్మ సంఘం నాయకులు ర్యాకల శ్రీనివాస్, నరాల రాజు, చుక్కల శంకర్, బాత్క అశోక్, శ్రీరామ్ శరత్, రాసాల లింగస్వామి,మల్లేష్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెంలో మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కొనపూరి ఐలయ్య అలియాస్ సాంబశివుడి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, కొమురెల్లి సంజీవ రెడ్డి, దేగల పాండరి, మాద శంకర్, దామోదర్ రెడ్డి, కూనపురి స్వర్ణలత,అయోధ్య, నారి మల్లేశం, కూనపురి శ్రీశైలం, కాసాని వెంకటేశం, దంతూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.


తుర్కపల్లి : ముల్కలపల్లిలో..

తుర్కపల్లి: తెలంగాణ ఉద్యమకారుడు కొనపూరి సాంబశివుడి వర్ధంతిని మంగళవారం మండలంలోని ముల్కలపల్లిలో శ్రీ క్రిష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణయాదవ సంఘం అధ్యక్షుడు గుండెబోయిన రాజుయాదవ్, పీఏసీయస్ డైరెక్టర్ దుంబాల రాంచంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లప్ప, బాలయ్య, వేణు. కనకరాజు, బాలుయాదవ్, నాగరాజు, ఐలేష్‌యాదవ్, వంశీక్రిష్ణ, జీవన్, మధు, చరణ్, చింటు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ


అడ్డగూడూరు : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

అడ్డగూడూరు: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని మంగళవారం మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగాప్రపంచ క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శారద, సరోజనమ్మ, రాజీవ్, మరియ, లత, విజయ, రమా తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యుడు విజయ్‌కి అవార్డు

మోటకొండూర్: క్షయ వ్యాధి నిర్మూలనకు సేవలందించిన మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు విజయ్ ను మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిని కార్యక్రజుమంలో జిల్లా క్షయ నివారణ అధికారి పాపారావు ప్రశంసపత్రంతో పాటు మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ అవార్డు రావడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీని మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా పార్లమెంట్ సహ ఇన్‌చార్జ్ ఉబ్బు భిక్షపతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, శక్తికేంద్రం ఇంచార్జీ ఆలె చిరంజీవి, పట్టణ ఉపాధ్యక్షుడు గట్టు మొగులయ్య, బూత్ అధ్యక్షుడు కొండూరు దుర్గయ్య, బొలమోని శ్రీశైలం, సిలివేరు సురేష్, కందుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన కోట రాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు దాతలు సేకరించిన రూ.46 వేల చెక్కును మంగళవారం రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దబ్బెటి సోంబాబు, గంధం శ్రీనివాసరావు, కారుపోతుల వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, రమేష్, మెట్టు మంగేష్, రాజు, వెంకట్‌రెడ్డి, ఆరె శ్రీనివాస్, ఆంబోజు రామ్మూర్తి, వెంకన్న, కోల శ్రీనివాస్, జనార్దన్, శ్రీనివాస్, గిరి, సూదగాని అంజనేయులు, మొరిగాల శ్రీను పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని వర్టూర్ గ్రామానికి చెందిన ఆడెపు అంజయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మండల టెంట్‌హౌస్ సంఘం సభ్యులు అంజయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెల్మజాల యాదయ్య, బొలగాని లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, స్వామి, మల్లేష్, న ర్సింహ , శ్రీకాంత్, చంద్రయ్య, సీస ఇస్తారి, ఉమేష్, రమేష్, భిక్షపతి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన గుగులోత్ రాములు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ సర్పంచ్ బండికృష్ణ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిరావత్ వెంకటేశ్, దిరావత్ రవి, సంతోష్, బర్మావత్ బీకునా, దిరావత్ భిక్షపతినాయక్, నరేశ్, రవినాయక్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో మూత్రశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు విద్యార్థులు మంగళవారం ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న బాత్ రూమ్‌లను పూర్తి చే సి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

ఆలేరురూరల్ : గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మంతపురిలో పని చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తె లుసుకున్నారు. కార్యక్రమంలో పరుశరాములు, శ్రీనివాస్, కిష్టయ్య, స్వామి, ఐలయ్య పాల్గొన్నారు.

ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయం


భువనగిరిటౌన్ : ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు


యాదగిరిగుట్ట : ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ భిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, భువనగిరి సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, వస్తువుల అభిలాష్, సోమన సబిత, పుట్ట రమేష్, చింతల మల్లేశం, కోట శంకర్, చిక్క నరసయ్య, రేష్మ, నేనావత్ నాగమ్మ, నేనావతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు ధర్మభిక్షం

యాదగిరిగుట్ట: ప్రజల హక్కులను కాపాడిన గొప్ప నాయకుడు, ప్రజల మనిషి ధర్మభిక్షమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బబ్బూరి శ్రీధర్, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మండల కార్యవర్గ సభ్యుడు పేరబోయిన బంగారు, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరె పుష్ప, పాకాలపాటి రాజు, రమావత్ చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని మంగళవారం సీపీఐ, గౌడ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, చింతకింది అంజయ్య, తొర్పునూరి వెంకటేష్, బత్తుల లక్ష్మయ్య, మల్లేష్, బొడిగె బాలకృష్ణ, కాసుల వెంకటేశం, మునుకుంట్ల జంగయ్య, నాగరాజు, పాలకూర్ల స్వామి, చెరుకు శివ, సత్యనారాయణ, వర్కాల రవి, మోహన్‌రెడ్డి, రామలింగం, రాములు, వెంకటేశం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం ఆశయసాధనకు కృషిచేయాలి

రామన్నపేట : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు. మంగళవారం ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల వెంకటయ్య, ముత్తయ్య, లగ్గోని యాదయ్య, గంగాపురం యాదయ్య, భూపతి నర్సింహ, బత్తుల సత్యం, చెరుకు శివరాజ్, కూనూరు సుధాకర్, వీరమల్ల లక్ష్మీనారాయణ, కూనూరు నర్సింహ, నోముల వెంకటేష్, శంకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మంగళవారం బొమ్మగాని ధర్మ భిక్షం వర్ధంతిని సీపీఐ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేరువేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చేడె చంద్రయ్య, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి గౌలుసుల యాదగిరి, అన్నెపు కిష్టయ్య, బుచ్చయ్య, లక్ష్మీనర్సయ్య, ఎండీ.అబ్బాస్‌అలీ, పంగ యాదగిరి, కోమటి అనిల్, దొంతోజు నవీన్, ఎ.రవి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: ధర్మ భిక్షం జీవితం ఆదర్శప్రాయమని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొలగాని సత్యనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్మ బిక్షం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డం అంజయ్యగౌడ్, గాదెగాని మాణిక్యంగౌడ్, లోడె యాదగిరిగౌడ్, తండ రాములుగౌడ్, బొలగాని లక్ష్మీనారాయణగౌడ్, గాజుల స్వామి, గాదెగాని నర్సింహులు, వంగాల స్వామి, గాజుల వెంకటేష్, తండ మల్లేష్, వంగాల మల్లేష్, గడ్డం రమేష్, బొలగాని మోహన్, వంగాల బుజ్జి పాల్గొన్నారు.

పోచంపల్లిలో ధర్మభిక్షం వర్ధంతి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి కొయ్యడ నర్సింహ, మండల అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్, ఉపాధ్యక్షుడు తండ వెంకటేశ్, బొడిగె లింగం, రమేశ్, ముప్పిడి శ్రీనివాస్, శ్రీనివాస్, సుమన్, జగన్, తన్నీరు ధీరజ్, పాండు, వేమన్‌రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గీత పనివారుల సంఘం నాయకులు అధ్యక్షుడు పందుల యాదగిరి, గాలయ్య, పాలకూర్ల యాదయ్య, సత్తయ్య, యాదయ్య, స్వామి, అంజయ్య, చంద్రయ్య, విష్ణు, సత్తయ్య, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయిధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ, పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య, గౌరవ అధ్యక్షుడు గడ్డం దశరథ గౌడ్, నాయకులు గుండెబోయిన అయిలయ్య, నాతి రాజు, పరకాల నర్సయ్య, బొడిగె వెంకన్న, పోతగాని మల్లేశం గౌడ్, చెరుకు విష్ణు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు


మోత్కూరు : ధర్మ భిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు


చౌటుప్పల్ : ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


జలాల్‌పురంలో వరిపంట పరిశీలిస్తున్న నల్లగొండ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ వీరయ్య

భూదాన్‌పోచంపల్లి: రైతులు సస్యరక్షణ చర్యలు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని నల్లగొండ రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ వీరయ్య తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జలాల్‌పురం రైతువేదికలో ఆయన రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. పలుచగా నారు పోసుకోవడం వల్ల నారు పిలకలు బలంగా వచ్చి దిగుబడి బాగా వస్తుందన్నారు. ప్రతివారం మంగళ, శుక్రవారాల్లో రైతువేదికలలో రైతులకు అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామ శివారులో పలువురి రైతుల వరిపొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవయాధికారి ఏజాజ్ అలీఖాన్, ఏఈఓలు సోని, శిరీష పాల్గొన్నారు.

అనాథలకు అండగా నిలవాలి

చౌటుప్పల్ : అనాథలకు అండగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని అమ్మనాన్న అనాథాశ్రమానికి హైదరాబాద్‌కు చెందిన రెలియేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10లక్షల విలువైన వివిధ రకాల సామగ్రిని ట్రస్ట్ డైరెక్టర్ రవితో కలిసి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రవి, కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, బొడిగె బాలకృష్ణ, సుర్వి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకందుకూరులో వైద్య శిబిరం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) విద్యార్థుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారిణి కదిరి హారిత, సత్యనారాయణ, రేవతి, జయపాల్, రాజు, వెంకటేశం, మల్లేశం, ముత్యాలు , విద్యాసాగర్, సరిత, బాలరాజు, మమత, అనురాధ, రేవంత్ పాల్గొన్నారు.

దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

భువనగిరి క్రైం: దాడి కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. వివరాలు.. ఈ నెల 19వ తేదీన వడపర్తి గ్రామానికి చెందిన మేడబోయిన సత్తయ్యకు చెందిన గేదెలు పక్కనే గల ఎలిమినేటి పద్మారెడ్డి వరి చేనులో మేస్తుండగా.. పద్మారెడ్డి గమనించి సత్తయ్యను దూషించాడు. దీంతో సత్తయ్యతో పాటు అ తడి కుమారులు బాలమల్లేష్, బాలకృష్ణ కలిసి దాడి చేయడంతో ప ద్మారెడ్డి, అతడి భార్య కమలమ్మ, కుమారుడు సంతోష్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసి సత్తయ్య, అతడి కుమారులు బాలమల్లేష్, బాలకృష్ణను అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

నిధులు విడుదల చేయాలి

రాజాపేట: గ్రామ పంచాయతీల పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి అప్పులు చేసి పనులు చేపడితే ఇప్పటివరకు బిల్లులు రాలేదన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు లక్ష్మీ రాములు నాయక్, ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, మెండు వెంకట్‌రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్‌రెడ్డి, మమత పాల్గొన్నారు.